తిరుమలగిరి : తొండ గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి

• అదనపు కలెక్టర్ ప్రియాంక

తిరుమలగిరి, ఫిబ్రవరి 9 : గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అదనపు కలెక్టర్ ప్రియాంక అధికారులకు సూచించారు. మండలంలోని తొండ గ్రామంలో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య పనులను శుక్రవారం ఆమె పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి హరితహారం మొక్కల పెంపకం నర్సరీని సందర్శించారు. ఆమె వెంట ఎంపీడీఓ ఉమేశ్‌చారి, ఎంపీఓ మారయ్య ఉన్నారు.

చిలుకూరు : చిలుకూరులో చేపట్టిన పారిశుధ్య పనులను జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షరీఫ్‌ద్దీన్, బిల్ కలెక్టర్ ధర్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

అనంతగిరి : మండలంలోని శాంతినగర్‌లో మురుగు కాల్వ నిర్మాణ పనులు, బావి పూడికతీత పనులను తాసీల్దార్ రవికుమార్ పరిశీలించి గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం గ్యాస్ సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అహ్మదాబేగం పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలంలోని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తయారు చేయాలని ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. అడివెంల గ్రామంలో చేపట్టిన పారిశుధ్య పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహాలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ రవి, మాజీ సర్పంచ్ పద్మావెంకటయ్య పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సత్వరమే చెల్లింపులు

• పీడీ కిరణ్‌కుమార్

సామాజిక తనిఖీలో మాట్లాడుతున్న పీడీ కిరణ్‌కుమార్

మునగాల, ఫిబ్రవరి 9 : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు నిర్వహించిన కూలీలకు వెంటనే చెల్లింపులు చేయాలని పీడీ కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో నిర్వహించిన సామాజిక తనిఖీల వివరాలు సేకరించి మాట్లాడారు. తనిఖీ ద్వారా ఆల్ క్యాడర్‌పై రూ.4,15,760 రికవరీ చేసినట్లు తెలిపారు. ఎంపీపీ ఎలక బిందు, ఏఈఓ అన్నారీ, ఏపీడీ ఎర్రయ్య, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఏపీఓ శైలజ, ఎస్ఆర్‌పీ రమేశ్, డీఆర్‌పీఎస్ ఈసీ కల్యాణ్ పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణతోనే మానవాళి మనుగడ

• సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

17వ వార్డులో మొక్కలకు నీళ్లు పోస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 9 : మొక్కల సంరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యమవుతుందని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. వాటరింగ్ డే సందర్భంగా శుక్రవారం పట్టణంలోని 17వ వార్డులో మొక్కలకు నీళ్లు పోసి మాట్లాడారు. హరితహారంలో నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్, బీఆర్ఎస్ నాయకులు కీసర వేణుగోపాల్‌రెడ్డి, ఆర్‌ఓ వసుంధర, మున్సిపల్ అధికారులు, వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అతివేగం ప్రమాదాలకు కారణం : డీఎస్పీ

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రకాశ్

కోదాడ రూరల్, ఫిబ్రవరి 9 : అతివేగం ప్రమాదాలకు కారణమని కోదాడ డీఎస్పీ ప్రకాశ్, ఎంవీఐ బాబు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణ లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో వారు మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణను ప్రతిఒక్కరూ బాధ్యతగా స్వీకరించి అరికట్టేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ సీఐ రాము, ఎస్ఐ యాగవేందర్‌రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు కనగాల నాగేశ్వర్‌రావు, తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ చైర్మన్ రామనేని శ్రీనివాస్‌రావు, కృష్ణ, నర్సయ్య, వెంకటనారాయణ, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I, Devaramu Sreedevi, W/o. Ragireddy Nagarjuna Reddy (Old Name), H.No. 28-1280, Housing Board Colony, Miryalguda, Nalgonda (Dist). I have changed my name to **Ragireddy Sreedevi, W/o. Ragireddy Nagarjuna Reddy (New Name)**

PLOT FOR SALE
★సూర్యాపేట హైటెక్ బస్టాండు దగ్గరలో మానస నగర్ పరిధిలో 233.00 Sq.yds గల ప్లాటు అమ్మబడును. నో బ్రోకర్స్, వెంటనే సంప్రదించండి: **7386961090**
NTW-323257

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059

గృహజ్యోతి అర్హుల నమోదును వేగంగా పూర్తి చేయాలి

• కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

గరిడేపల్లిలో గ్యాస్ వినియోగదారుల వివరాల నమోదును పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట్రావ్

గరిడేపల్లి, ఫిబ్రవరి 9 : గృహజ్యోతి పథకంలో భాగంగా గ్యాస్ సబ్సిడీ పొందే వినియోగదారుల వివరాల నమోదు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులకు సూచించారు. మండల కేంద్రంలో చేపట్టిన వినియోగదారుల వివరాల నమోదు ప్రక్రియను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. అలాగే గ్రామ పంచాయతీల్లో జరిగే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. ఆయన వెంట ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, తాసీల్దార్ బి.కవిత, ఇన్‌చార్జి ఎంపీడీఓ వనజ, ఎంపీఓ మౌలానా ఉన్నారు.

నేరేడుచర్ల : వినియోగదారుల వివరాలు యాప్‌లో నమోదు చేయడం కోసం ఇంటికి వచ్చే అధికారులు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ కోరారు. మండంలోని చిల్లేపల్లి గ్రామంలో కొనసాగుతున్న సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రజా పాలనలో రూ.500కే గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వినియోగదారుల్లో కొంతమంది తప్పులు నింపారని, ప్రభుత్వం నిర్ధేశించిన యాప్ ద్వారా వాటిని సరిచేయడం కోసం అంగన్‌వాడీ టీచర్లు, ఆర్పీలు మీ గృహాలకు వస్తున్నారని, తప్పులు లేకుండా సమాచారం అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ సైదులు, ఎంపీడీఓ శంకరయ్య, పంచాయతీ కార్యదర్శి రమేశ్, ప్రత్యేక అధికారి రాజేశ్వరి, ఏఎన్ఎం మమత పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్ : మండలంలోని నెమ్మికల్‌లో నిర్వహిస్తున్న గ్యాస్ వినియోగదారుల సర్వేను జడ్పీ సీఈఓ సురేశ్ తనిఖీ చేశారు. పొరపాట్లు లేకుండా వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, పంచాయతీ కార్యదర్శులు హరికృష్ణ, సుధాకర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చిలుకూరు : ప్రజా పాలన దరఖాస్తుల్లో గ్యాస్ కనెక్షన్ నంబర్లు తప్పుగా రాసిన వాటిని సర్వే ద్వారా సరిచేస్తున్న సిబ్బంది పనితీరును కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి, సీపీఓ వెంకటేశ్వర్లు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఈదయ్య, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : మండలంలోని నల్లబండగూడెంలో ఎంపీడీఓ వి.వి.రామచందర్‌రావు అధ్వర్యంలో అధికారులు గృహజ్యోతి లబ్ధిదారుల వివరాలను ఇంటింటి సర్వే నిర్వహించి సేకరించారు. కార్యక్రమంలో ఎంపీఓ పాండు రంగన్న, కార్యదర్శి పొరళ్ల అరుణ, అంగన్‌వాడీ టీచర్ మమత పాల్గొన్నారు.

అర్వపల్లి : గృహజ్యోతి అర్హుల వివరాలను మండల కేంద్రంలో విద్యుత్ సిబ్బంది ఇంటింటికీ తిరిగి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. సర్వేను ఏఈ శ్రీకాంత్ పరిశీలించారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్లు జోయల్, వెంకటేశ్వర్లు, లైన్‌మెన్ సంతోష్‌రెడ్డి, రాజేశ్, జేఎల్ఎం గంగరాజు, మల్లికార్జున్, రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

'సీపీఎస్‌ను రద్దు చేయాలి'

గరిడేపల్లి, ఫిబ్రవరి 9 : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఉద్యోగుల సంఘం మండలాధ్యక్షుడు పణితి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి భూక్య రమేశ్ అన్నారు. మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో గల జడ్పీహెచ్ఎస్‌లో సంఘం టేబుల్ క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. హెచ్ఎం సువర్ణ, సంఘ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వర్‌రావు, జిల్లా కార్యదర్శి అంజయ్య పాల్గొన్నారు.

అనారోగ్యంతో అటెండర్ మృతి

నడిగూడెం, ఫిబ్రవరి 9 : నడిగూడెం ఎంపీడీఓ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న వీరశేఖర్ (39) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. మృతదేహాన్ని ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు, జడ్పీటీసీ బాణాల కవితానాగరాజు, ఎంపీడీఓ ఇమామ్, కార్యాలయ సిబ్బంది సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ 16న దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలి

• వివిధ సంఘాల నాయకులు

బొడ్రాయిబజార్ : గ్రామీణ సడక్ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్న నాయకులు

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 9 : రైతులు, గ్రామీణ ప్రాంత కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు, వ్యవసాయ కార్మికవర్గ సమస్యల పరిష్కారానికి ప్రధాని మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కంబాల శ్రీనివాస్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ్ల ధనుంజయనాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ధర్మభిక్షం భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు మూరగుండ్ల లక్ష్మయ్య, ఏఐటీయూసీ నాయకులు ఎస్.కె.లతీఫ్, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : దేశ వ్యాప్తంగా చేపట్టే సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ నాయకులతో కలిసి సమ్మె కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టే సమ్మెకు అన్ని వర్గాలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నీలా రాంమూర్తి, నేరేడుచర్ల భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు యారవ శ్రీను, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మునగాల : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని జాయింట్ ఫ్లాట్‌ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో గ్రామీణ బంద్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి రాఘవరెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం, ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు పచ్చిపాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

చలో నల్లగొండను విజయవంతం చేయాలి

• బీఆర్ఎస్ తుంగతుర్తి మండలాధ్యక్షుడు సీతయ్య

తుంగతుర్తి : చలో నల్లగొండ కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

తుంగతుర్తి, ఫిబ్రవరి 9 : ఈ నెల 13న నల్లగొండలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తలపెట్టిన బహిరంగ సభకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, దొంగరి శ్రీను, గోపగాని రమేశ్, గోపగాని శ్రీను, మల్లెపాక వెంకన్న, యాకూనాయక్, సింహాద్రియాదవ్, నాగమల్లు, పూర్ణానాయక్ పాల్గొన్నారు.

అర్వపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమేశ్‌గౌడ్

అర్వపల్లి : చలో నల్లగొండ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్, మార్కెట్ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, నాయకులు పి.యుగేందర్, బైరబోయిన రామలింగయ్య, వల్లపు గంగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు గోసుల విజయ్‌కుమార్, అరిగె వెంకన్న, ఎల్లంరాజు, ప్రభాకర్, సురేశ్, సైదులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నిరంజన్

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

• డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్

హుజూర్‌నగర్ , ఫిబ్రవరి 9 : పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమౌతాయని డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 28వ వార్డులో గల మాధవరాయినిగుడెంలో దోమల నివారణ చర్యలను ఆయన పరిశీలించి స్థానికులతో ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడారు. కార్యక్రమంలో బస్తీ దవాఖాన వైద్యురాలు వాణి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ 16న సోమప్ప ఆలయం వద్ద వస్తువుల విక్రయానికి వేలం

నేరేడుచర్ల, జనవరి 9 : మండలంలోని బూర్గులతండా గ్రామ పంచాయతీ పరిధిలోని భృగుమాలిక సోమేశ్వరస్వామి దేవాలయం వద్ద పులిహోర, కొబ్బరికాయలు, లడ్డూ అమ్మకాల కోసం ఈ నెల 16న ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు దేవాదాయ, ధర్మాదాయ శాఖ మేనేజర్ కొంకపాక మృత్యుంజయశాస్త్రి తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. కొబ్బరికాయల అమ్మకం కోసం వేలంలో పాల్గొనే వారు రూ.5 వేలు, లడ్డూ, పులిహోర అమ్మకానికి రూ.5 వేలు, సైకిల్ స్టాండ్ వేలంలో పాల్గొనే వారు రూ.3 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు. వేలం పూర్తైన వెంటనే పాటదారుడు 80 శాతం నగదు చెల్లించాలని, ఆలయ అధికారులదే తుది నిర్ణయమని పేర్కొన్నారు.

ఆలయ ధర్మకర్త నియామకానికి దరఖాస్తులు

సోమప్ప సోమేశ్వర ఆలయ ధర్మకర్త నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ మేనేజర్ మృత్యుంజయ శాస్త్రి తెలిపారు. నేటి నుంచి 20 రోజుల పాటు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు.

మేళ్లచెర్వు శివాలయానికి..

మేళ్లచెర్వు : మండల కేంద్రంలోని స్వయంభూ శంభులింగేశ్వరస్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఈఓ కొండారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు నల్లగొండ దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని సూచించారు.

సంత్ సేవాలాల్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి

మఠంపల్లి, ఫిబ్రవరి 9 : బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి పోస్టర్‌ను తెలంగాణ లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 15న జరిగే సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి భోగ్ బండారో కార్యక్రమానికి రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సీతక్క, భారీ నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాలోతు నాగునాయక్, మాలోతు రవీందర్‌నాయక్, బానోతు భరత్‌నాయక్, రాజేశ్‌నాయక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

సూర్యాపేట రూరల్, ఫిబ్రవరి 9 : మండలంలోని సోలిపేట గ్రామ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఉప సర్పంచ్ నర్ర సుగుణమ్మ శుక్రవారం రూ.10 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థానాల్లో నిలువాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషగాని శ్రీనివాస్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, ఉపేందర్, ఉప్పలయ్య, నిర్మల, రాణి, జానకిరాములు, నాగేశ్వర్‌రావు, వెంకట్రామ్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

నూతనకల్, ఫిబ్రవరి 9 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని చదువుకోవాలని కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు పసుల అశోక్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎర్రపహాడ్ జడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులు 30 మందికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చల్లా తేజ ఆర్థిక సహకారంతో స్టడీ మెటీరియల్ పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు లింగాల రామచంద్రయ్య, ఎర్రోజు కృష్ణయ్య, అనంతుల నాగలింగం, ఉపాధ్యాయులు ప్రసాద్, హన్మంత్, వెంకటయ్య పాల్గొన్నారు.

చౌటపల్లిలో పశు వైద్య శిబిరం

మఠంపల్లి, ఫిబ్రవరి 9 : మండలంలోని చౌటపల్లి గ్రామంలో మై హోం సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని సంస్థ ప్రెసిడెంట్, యూనిట్ హెడ్ ఎన్.శ్రీనివాస్‌రావు, జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాస్‌రావు శుక్రవారం ప్రారంభించారు. మై హోం పరిశ్రమ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ కింద ప్రతీ ఏటా పశువులకు రోగాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా ఉచితంగా టీకాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి కొండానాయక్, ప్రభుత్వ వెటర్నరీ అడిషనల్ డైరెక్టర్ రూప్‌కుమార్, పశు వైద్యాధికారులు సుష్మిత, ఉషారాణి, శంకర్, ఎంపీటీసీ సైదారాణి, పరిశ్రమ జనరల్ మేనేజర్ కె.నాగేశ్వర్‌రావు, జనరల్ మేనేజర్ మైన్స్ శ్రీనివాస్‌రావు, అడ్వైజర్ జగన్నాథరావు పాల్గొన్నారు.

టెలికాం వినియోగదారులకు ట్రాయ్ అవగాహన

సూర్యాపేట అర్బన్, ఫిబ్రవరి 9 : జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో టెలికాం రెగ్యులేటరి అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ఆధ్వర్యంలో శుక్రవారం వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాయ్ అడ్వైజర్ బి.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ట్రాయ్ పని విధానం, టెలికాం అభివృద్ధిలో ట్రాయ్ పాత్ర, వినియోగదారులకు ఏ విధంగా ఉపయోగపడుంది వంటి అంశాలను వివరించారు. ట్రాయ్ జాయింట్ అడ్వైజర్ కె.వి.సురేశ్‌బాబు టెలికాం సర్వీసులు, ట్రాయ్ యాప్‌లు, 5జీ సేవలపై అవగాహన కల్పించగా, డైరెక్టర్ కె.మురళీకృష్ణ సైబర్ సెక్యూరిటీ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాయ్ సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ చింతరాల భిక్షం, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ టి.మధు, ఈఈఈ హెడ్ డి.నాగరాజు, ట్రాయ్ సీఏజీ మెంబర్స్, వివిధ టెలికాం నెట్‌వర్క్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

పున్నంరాజు జీవితం నేటి తరానికి ఆదర్శం

• సీపీఎం నాయకులు

మఠంపల్లి, ఫిబ్రవరి 9 : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన కామ్రేడ్ కోలాహలం పున్నంరాజు జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఎం నాయకులు అన్నారు. మండలంలోని యాతవాకిళ్ల గ్రామంలో పున్నంరాజు వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి నివాళులర్పించారు.

పంచాయతీ పాలకవర్గానికి సన్మానం

యాతవాకిళ్ల గ్రామ అభివృద్ధికి పాలకవర్గం అందించిన సేవలు మరువలేనివని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహరాజు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

• ఎంపీడీఓ ఇందిర

నూతనకల్, ఫిబ్రవరి 9 : విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ ఇందిర అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఈజీఎస్ టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా చూడాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కూలీలకు పనులు కల్పించాలని ఆదేశించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని గీత కార్మికుడు మృతి

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 9 : గుర్తు తెలియని వాహనం ఢీకొని గీత కార్మికుడు మృతి చెందాడు. ఎస్ఐ సురేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెల్లటూరు కాలనీకి చెందిన శేషం వెంకటేశ్వర్లు (36) కల్లు గీత కార్మికుడు. గురువారం రాత్రి పని ముగించుకుని ఇంటికి వెళ్తుండగా మేళ్లచెర్వు–కోదాడ రోడ్డులో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతడిని కోదాడకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. వెంకటేశ్వర్లుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కోడిగుడ్ల లారీ బోల్తా

మునగాల, ఫిబ్రవరి 9 : కోడిగుడ్ల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడిన ఘటన శుక్రవారం మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోడిగుడ్లతో వెళ్తున్న లారీని డ్రైవర్ మండల కేంద్రంలో టిఫిన్ చేసేందుకు రోడ్డు పక్కన నిలిపి దిగి వెళ్లిపోయాడు. కాగా ముందు ఒంపు ఉండడంతో లారీ ముందుకు వెళ్లి బోల్తా పడింది.

టీఎస్ ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాబుమాదిగ

కోదాడ రూరల్, ఫిబ్రవరి 9 : టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చింతా బాబుమాదిగ ఎన్నికయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య చేతుల మీదుగా ఆయన నియామక పత్రం అందుకున్నారు. తన ఎంపికకు సహకరించిన కోర్ కమిటీ సభ్యులకు బాబు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

మోతె పీహెచ్‌సీ వైద్యురాలిగా భవానీ బాధ్యతలు

మోతె, ఫిబ్రవరి 9 : మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలిగా భవానీ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. చివ్వెంల మండలం నుంచి మోతె మండలానికి ఆమె బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన డాక్టర్ నాగరాజు తుంగతుర్తికి వెళ్లారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

• ఎస్ఐ ఏడుకొండలు

తుంగతుర్తి, ఫిబ్రవరి 9 : డ్రగ్స్, గంజాయి వంటి చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని ఎస్ఐ ఏడుకొండలు అన్నారు. శుక్రవారం సీఐ బ్రహ్మమురారి పర్యవేక్షణలో రావులపల్లి గ్రామంలో యువతకు మత్తు పదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలపై ఎస్ఐ అవగాహన కల్పించి మాట్లాడారు. మత్తు పదార్థాల వినియోగం నేడు సామాజిక సమస్యగా పరిగణించినట్లు తెలిపారు. ఇలాంటి సామాజిక సమస్యను రూపుమాపేందుకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని కోరారు. మత్తు పదార్థాల రవాణా, వినియోగదారుల సమాచారం అందిస్తే వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు రేతినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాల్వపల్లి పాఠశాలకు బీఓబీ సామగ్రి అందజేత

గరిడేపల్లి, ఫిబ్రవరి 9 : మండలంలోని కాల్వపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు బ్యాంక్ ఆఫ్ బరోడా(బీఓబీ) రాయినిగూడెం శాఖ సుమారు రూ.5 వేల విలువ గల ఐరన్ ర్యాక్, నోట్ పుస్తకాలను శుక్రవారం బ్యాంక్ మేనేజర్ ఎం.శ్రీకాంత్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ నిగిడాల ఉదయ్‌కుమార్, హెచ్ఎం సీహెచ్.రత్తయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ

సూర్యాపేట రూరల్, ఫిబ్రవరి 9 : మండలంలోని సోలిపేట గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు ఉప్పల మల్లారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు శుక్రవారం స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్లు బహూకరణ

నేరేడుచర్ల, ఫిబ్రవరి 9 : నేరేడుచర్ల పట్టణంలోని రాజీవ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలకు ఆర్యవైశ్య మహాసభ పట్టణ మహిళా అధ్యక్షురాలు కందిబండ వాసంతీహరిప్రసాద్ తన కుమారుడు జన్మదినం సందర్భంగా శనివారం రెండు సీలింగ్ ఫ్యాన్లను బహూకరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ కోశాధికారి గరిణ రాధిక, వాసవీ క్లబ్ జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, గెల్లి మహాలక్ష్మి, మాజీ కోశాధికారి ఈగ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.